గృహిణి ఆత్మహత్య

మల్కాజిగిరి, జనవరి 9: అనుమానాస్పద స్థితిలో ఓ గృహిణి ఆత్మహత్య చేసుకున్నది. అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో..ఖానాజీ గూడ ఇందిరానగర్‌కు చెందిన రామకృష్ణ ప్రైవేట్ జాబ్ చేస్తున్నాడు. ఇతడికి భార్య బబిత, కుమారుడు ఉన్నారు. బబిత సోమ వారం రాత్రి ఇంట్లో ఎవరూ లేని సమ యంలో చున్నీతో ఫ్యాన్‌కు ఉరివేసుకుంది. భర్త వేధింపులు భరించలేకనే బబిత ఆత్మ హత్య చేసుకుందని బాధితురాలి కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ దవాఖానకు తరలించారు.

స్థానికులకే ఎంపీ టికెట్ కేటాయించాలి

మేడ్చల్ కలెక్టరేట్, జనవరి 9 : స్థానికు లకే మల్కాజిగిరి ఎంపీ టికెట్ కేటాయించా లని బీజేపీ రాష్ట్ర నాయకులు కొంపల్లి మోహన్‌రెడ్డి, రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్య క్షుడు సామల రంగారెడ్డి, మేడ్చల్ అర్బన్, మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షుడు పన్నాల హరీశ్‌రెడ్డి, పట్లోళ్ల విక్రమ్ రెడ్డి అన్నారు. దమ్మాయిగూడలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... పార్ల మెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాలకు చెందిన అర్హులైన నేతలకు కేటాయిస్తే కలిసి కట్టుగా పనిచేసి బీజేపీ జెండాను ఎగురవేస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయ కులు సుదర్శన్ రెడ్డి, రూరల్ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుమల్‌రెడ్డి, అధికార ప్రతినిధి సంపత్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

కీసర, జనవరి 9: కీసర మండల కేంద్రం లోని ప్రాథమిక సహకార సంఘం కార్యాల యంలో నూతన సంవత్సరం క్యాలెండర్‌ను చైర్మన్ రామిడి ప్రభాకర్‌రెడ్డి, డైరెక్టర్‌ల సమ క్షంలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా క్యాలెండర్‌ను రైతులకు అంద జేశారు. కార్యక్రమంలో సహకార సంఘం ఉపాధ్యక్షుడు బుచ్చిరెడ్డి, డైరెక్టర్‌లు ధర్మ, మల్లేశ్, మల్లారెడ్డి, యాదిరెడ్డి, భూపాల్‌రెడ్డి, చిన్న అంజిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

PUBLIC NOTICE

General Public is hereby informed that my Client Sri Shibineni Srinivasa Rao, S/o.Late Narayan Rao, 52 Yrs, Occupation: Business and R/o. Siri Nilayam, Flat No.401, Pet Basheerabad, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, TS has entered in to an Agreement of Sale Dt.30/12/2023 with one Shafali Revathi Balla, D/o.Late Anil Balla, R/o.Plot No.11, Polisetty Enclave, Vikrampuri, Secunderabad,-500 026, TS to purchase Agricultural land adm AC 00-08 Guntas out of AC 00-25.83 Guntas situated in Sy.No.443/5/1 under the village limits of Gowdavelli, Medchal Mandal, Medchal-Malkajgiri District, TS and also paid substantial amount of sale consideration to her.

If anybody having any objections over the above sale transaction may contact the undersigned within one week from the date of publication of this Notice together with documents in proof of their claim failing which, my client will go for registration of same in his favour and no claims of whatsoever nature will be entertained thereafter.

Sd/- K.Rama Bhadra Raju, MA, B.L.
Advocate
1-20-400, Road No.19, West Venkatapuram, Trimulgherry Post, Secunderabad-500 015, T.S.
Mobile No: 9492430394

అభివృద్ధి పనుల్లో వేగం పెంచండి

సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ ప్రభుదాస్

కాప్రా, జనవరి 9: మీర్‌పేట్ హెచ్‌బీకా లనీ డివిజన్‌లో చేపట్టిన అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని ఆ డివిజన్ కార్పొరేటర్ జెర్రి పోతుల ప్రభుదాస్ అన్నారు. మంగళవారం వార్డు కార్యాలయంలో ఇంజినీరింగ్ అధికా రులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కార్పొరేటర్ మాట్లాడుతూ... డివిజన్‌లో ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని, జాప్యం లేకుండా వెంటనే చేపట్టేలా చర్యలు తీసుకోవాలని సూచిం చారు. ఈ సమావేశంలో డీఈఈ రూప, ఏఈ స్రవంతి, వర్క్ ఇన్‌స్పెక్టర్ చారి పాల్గొన్నారు.

డివిజన్లలో కార్పొరేటర్ల పర్యటన

సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ రజితారెడ్డి

ఉప్పల్, జనవరి 9 : ఉప్పల్ భరత్‌నగ ర్‌లో నెలకొన్న సమస్యలను కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి మంగళ వారం పరిశీలించారు. ఈ మేరకు కాలనీవా సులతో కలిసి పర్యటించి, సమస్యలు తెలుసు కున్నారు. డ్రైనేజీ పైపులైన్ నిర్మాణంలో ఏర్ప డిన సాంకేతిక సమస్యలను వెంటనే పరిష్క రించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భిక్షపతి, సత్తయ్య, నాగరాజ్, రవి, మల్లారెడ్డి, రాజు, ప్రభాకర్‌రెడ్డి, రామ క్రిష్ణ, శేఖర్‌రెడ్డి, లక్ష్మణ్, ప్రేమ్, తదితరులు పాల్గొన్నారు.

చిలుకానగర్ డివిజన్‌లో ..

ఉప్పల్, జనవరి 9 : చిలుకానగర్ డివిజ న్‌లో మంగళవారం కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ విస్తృతంగా పర్యటిం చారు. ఈ మేరకు న్యూ రాంనగర్‌లో మంచి నీటి పైపులైన్లు, సీసీ రోడ్లు, సీవరేజ్ లైన్లను కాలనీవాసులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారు లకు ఆదేశించారు. నూతనంగా ఏర్పాటు చేసే పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నేతలు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, కొండల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి జగన్, రాంచందర్, బింగి శ్రీనివాస్, మహమూద్, ముద్దం శ్రీనివాస్, లక్ష్మణ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

కాలనీలో సమస్యలను పరిశీలిస్తున్న కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్

విద్యార్థుల సమస్యలు పరిష్కరిస్తాం

- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి
- నాచారం పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలన

జైజవాన్ కాలనీలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని సన్మానిస్తున్న కాలనీవాసులు

ఉప్పల్, జనవరి 9 : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాప్రమాణాల పెంపునకు కృషిచేస్తామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. నాచారం వెస్లీ పాఠశాలలో మధ్యాహ్న భోజ నాన్ని మంగళవారం ఎమ్మెల్యే, కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... విద్యా ర్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామ న్నారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలోని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయిజెన్ శేఖర్, ముత్యంరెడ్డి, మల్లేష్‌యా దవ్, విఠల్‌యాదవ్, అశ్వత్థామరెడ్డి, బుచ్చన్న, మారయ్య, బాలమణి, కామేశ్వరీ, లక్ష్మి, ప్రీతిరెడ్డి, భారతమ్మ, సుజాత, రమేశ్, బాలు నాయక్ పాల్గొన్నారు. కాగా, ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలుపొందిన అనంతరం మొక్కు తీర్చుకోవడానికి నాచారం రాఘవేంద్రనగర్ లోని రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు చేశారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత..

కాప్రా, జనవరి 9: కాప్రాడివిజన్ సాయి రాంనగర్‌కాలనీకి చెందిన యాదగిరి గుండె సంబంధిత వ్యాధితో నిమ్స్‌లో చేరాడు. ఓపెన్ హార్ట్ సర్జరీకి రూ.5లక్షలు అవసరం కావడంతో బాధితుడి కుమారుడు రాము, స్థానిక బీఆర్ఎస్ నేతలు కొండల్‌గౌడ్, నవీన్ గౌడ్ సహాయంతో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కలిసి సీఎం రిలీఫ్ ఫండ్‌కు దర ఖాస్తు చేసుకున్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన ఎల్ఓసీ పత్రాన్ని ఎమ్మెల్యే మంగళవారం బాధితుడి కుమారుడు రాముకు అందజేశారు.

దశల వారీగా సమస్యలు పరిష్కరిస్తాం

చర్లపల్లి, జనవరి 9 : నియోజకవర్గ పరి ధిలో నెలకొన్న సమస్యలను దశల వారీగా పరిష్కరించి, ఆదర్శ నియోజకవర్గంగా తీర్చి దిద్దుతామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఏఎస్‌రావునగర్ డివి జన్ పరిధిలోని జైజవాన్ కాలనీలో కాలనీ అధ్యక్షుడు తిరుమల్లయ్య ఆధ్వర్యంలో ఎమ్మె ల్యేను కాలనీవాసులతో కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జైజవాన్ కాలనీలో నెలకొన్న సమస్యలను దశల వారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు రామారావు, పావనీమణి పాల్‌రెడ్డి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్ష, కార్యద ర్శులు కాసం మహిపాల్‌రెడ్డి, కుమార్ స్వామి, నాయకులు మణెమ్మ, మహిళా అధ్య క్షురాలు శిరీషారెడ్డి, యూత్ అధ్యక్షుడు శ్రీని వాస్‌గౌడ్, వివిధ కాలనీల అధ్యక్షులు తదిత రులు పాల్గొన్నారు.

శ్రీగోదాదేవి ఆలయంలో దీపోత్సవం



ఎదులాబాద్ శ్రీరంగనాయక స్వామి ఆలయంలో దీపోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు

ఘట్‌కేసర్ రూరల్, జనవరి 9 : ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా మండలంలోని ఎదులా బాద్‌లో ఉన్న శ్రీగోదాసమేత శ్రీమన్నారు రంగనాయక స్వామి ఆలయంలో దీపోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వ హించారు. శ్రీ ఆండాళ్, రంగనాయక స్వామికి ప్రతి రోజు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ధనుర్మాసంలో స్వామివా రిని పూజిస్తే ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలుగుతాయనే నమ్మకంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు లక్ష్మ ణాచార్యులు, గోవిందాచార్యులు, భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గంజాయి పట్టివేత

జవహర్‌నగర్, జనవరి 9: గంజాయి అమ్ముతున్న ఇద్దరు నింది తులను జవహర్‌నగర్ పోలీసులు పట్టుకున్నారు. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సీతారాం కథనం ప్రకారం... జవహ ర్‌నగర్ కార్పొరేషన్‌లోని బాలాజీనగర్ మార్కెట్ గల్లీలో గంజాయి అమ్ముతు న్నట్లు విశ్వసనీయ సమచారం మేరకు పోలీసులు దాడి చేసి 500గ్రాముల గంజాయి, రెండు సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులు దుర్గాప్రసాద్, జావిద్ ఖాన్‌ను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు నిబంధనలు పాటించాలి

శామీర్‌పేట, జనవరి 9: రోడ్డు భద్రతా నియమాలను పాటించి, ప్రమాదాల నివారణకు వాహనదా రులు సహకరించాలని సీఐ నిరంజన్ రెడ్డి సూచించారు. ఉమ్మడి శామీర్‌పేట మండలంలోని రాజీవ్‌రహదారిపై నల్సార్, అలియాబాద్, మజీద్‌పూర్ చౌరస్తా వద్ద స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటుకు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉదయం, సాయంత్రం వేళల్లో జాతీయ రహదారిపై వాహనాల రాక పోకల రద్దీ పెరుగుతున్నదని తెలిపారు. దీంతో నిత్యం ప్రమాదాలు జరుగుతు న్నాయన్నారు. ప్రమాదాల నివారణకు అవసరమైన ప్రధాన చౌరస్తాల వద్ద బారికేడ్లు, స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

హెచ్‌బీఎల్ సహకారంతో పౌష్టికాహారం

శామీర్‌పేట, జనవరి 9 : తూంకుంట మున్సిపాలిటీ పరిధిలోని ఉప్పర్‌పల్లి, అంతా యిపల్లి, హకీంపేట, సింగాయపల్లి గ్రామా ల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు పౌష్టికాహారం అందజేసేందుకు హెచ్‌బీఎల్ పరిశ్రమ ముందుకొచ్చిందని ఐసీడీఎస్ పీడీ కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం పౌష్టికా హారం కిట్ల పంపిణీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో ఉదయశ్రీ, సూపర్ వైజర్ పద్మ, కౌన్సిలర్ పాండు, హెచ్‌బీఎల్ ప్రొడక్షన్ జనరల్ మేనేజర్ సుధాకర్, సీఎస్ ఆర్ అసోసియేట్ విజయలక్ష్మి పాల్గొన్నారు.

ఊరెళ్తున్నారా..! జాగ్రత్త

ఘట్‌కేసర్ రూరల్, జనవరి 9: సంక్రాంతి పండుగకు ఊరెళ్తున్న ప్రజలు జాగ్రత్తలు పాటించాలని ఘట్‌కేసర్ ఇన్‌స్పె క్టర్ మహేందర్ రెడ్డి తెలిపారు. ఘట్‌కేసర్ పోలీసు స్టేషన్ ఆవరణలో పండుగకు ఊరెళ్లే వారికి జాగ్రత్తలు వివరిస్తూ వాహనం ద్వారా అవగాహన కార్యక్రమాన్ని మంగళ వారం ప్రారంభించారు. ఊరికి వెళ్లే సమ యంలో ఇంట్లోని విలువైన వస్తువులు, నగ దును బ్యాంక్ లాకర్‌లో దాచుకోవాలని సూచించారు. అనుమానాస్పదంగా ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు సంచరిం చినప్పుడు 100 టోల్ ఫ్రీ నంబర్‌కు గాని, పోలీసు కంట్రోల్ రూమ్ 871266266కు గాని, వాట్సాప్ నంబర్ 87126 62111 కాల్ చేయాలని సూచించారు.

పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి

మల్కాజిగిరి, జనవరి 9: ప్రజల ఆరోగ్యం కోసం పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా జరగాలని అల్వాల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం సర్కిల్ కార్యాలయంలో పాశుధ్య విభాగం అధికారులతో డీసీ సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీ మాట్లాడుతూ.. రోజు ఉదయాన్నే కాలనీల నుంచి ఆటో ట్రాలీల్లో చెత్తను సేకరించాల న్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంహెచ్‌ఓ మంజుల, శానిటరీ సూపర్‌వైజర్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

కడుపునొప్పి భరించలేక యువకుడి ఆత్మహత్య

ఘట్‌కేసర్ రూరల్, జనవరి 9: కడుపు నొప్పి భరించలేక ఓ యువకుడు బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ ఎం.మహేందర్ రెడ్డి కథనం ప్రకారం... ఘట్‌కేసర్ మున్సిపాలిటీ కొండా పూర్ గ్రామానికి చెందిన ఒర్సు రమేశ్(25) ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. కొంత కాలంగా కడుపు నొప్పితో బాధపడుతున్నాడు. పలు దవాఖానల్లో చికిత్స పొందినా తగ్గలేదు. నొప్పి మరింత తీవ్రం కావడంతో భరించలేక మనస్తాపానికి గురైన రమేశ్ మూడు రోజుల క్రితం ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. మంగ ళవారం ఉదయం స్థానికంగా ఉన్న బావిలో శవమై తేలడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు పంచనామా నిర్వ హించి, పోస్టుమార్టం నిమిత్తం గాంధీ దవాఖా నకు తరలించారు.కేసు దర్యాప్తులో ఉంది. కాగా, మృతుడి తల్లిదండ్రులు, అన్న కొంత కాలం క్రితం మృతి చెందారు. ఉంది.

యువకుడి అదృశ్యం

జవహర్‌నగర్, జనవరి 9: స్నేహితుడి ఇంటికి వెళు తున్నానని ఇంట్లో చెప్పి బయటికి వెళ్లిన యువకుడు అదృశ్యమయ్యాడు. ఈ ఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టే షన్ పరిధిలో చోటుచేసుకుంది. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సీతారాం కథనం ప్రకారం... యాప్రాల్‌లోని భరత్‌న గర్ రాజీవ్‌గృహకల్ప అపార్ట్‌మెంట్‌లో ధీరావత్ నవీన్ నాయక్ కుటుంబసభ్యులతో కలిసి నివాసముంటు న్నాడు. 10వ తరగతి వరకు చదువుకున్న నవీన్‌నా యక్(22) స్థానికంగా కిరాణషాపు నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ నెల 8న యాప్రాల్‌లోని తన స్నేహి తుడి ఇంటికి వెళుతున్నానని చెప్పి వెళ్లిన నవీన్ నాయక్ ఇంత వరకు తిరిగి రాలేదు. దీంతో అతని ఆచూకి కోసం చుట్టుప్రక్కల, బంధువుల వద్ద వెతికిన సమాచారం లభించలేదు. ఈ మేరకు కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నిర్మాణాలు చేపట్టవద్దని ఆందోళన

చర్లపల్లి, జనవరి 9: చర్లపల్లి గౌడ సంఘానికి కేటా యించిన స్థలంలో వాకింగ్ ట్రాక్, భూగర్భ డ్రైనేజీ నిర్మాణం పనులు చేపట్టడం సరికాదని చర్లపల్లి గీత పారి శ్రామిక సహకార సంఘం సభ్యులు పేర్కొన్నారు. చర్ల పల్లి డివిజన్ సర్వే నం.278లో గత ప్రభుత్వం మంజూరు చేసిన ఐదెకరాల స్థలంలో జీహెచ్‌ఎంసీ, ఇరి గేషన్ డిపార్ట్‌మెంట్ అధికారులు చేపట్టిన వాకింగ్ ట్రాక్, భూగర్భ డ్రైనేజీ నిర్మాణం పనులను వెంటనే నిలిపివే యాలని కోరుతూ చర్లపల్లి సంఘం సభ్యులు ధర్నా నిర్వ హించారు. చర్లపల్లి గీత పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు, గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఇంటింటికీ అక్షింతలు

నేరేడ్‌మెట్ : వినాయకనగర్ డివిజన్‌లో అయోధ్య రాముడి అక్షింతల కలశ శోభయాత్రను శ్రీరామ జన్మ భూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

-కీసర : కీసర మండల కేంద్రంలోని అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను సీతారామచంద్రస్వామి ఆలయ కమిటీ సభ్యులు ఇంటింటికీ పంపిణీ చేశారు.

సామాజిక దృక్పథం అలవర్చుకోవాలి

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సీతారాం

జవహర్‌నగర్, జనవరి 9: విద్యా ర్థులు చిన్నప్పటి నుంచే సామాజిక దృక్పథం అలవర్చుకోవాలని, చెడు వ్యస నాలకు దూరంగా ఉండాలని జవహర్‌న గర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సీతారాం సూచిం చారు. జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధి లోని దమ్మాయిగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సీఐ సీతారాం ఆధ్వర్యంలో బాల్యవివాహాలు, డ్రగ్స్ నిర్మూలనపై మంగళవారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా సీఐ మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే సన్మార్గంలో నడవాలని సూచిం చారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ , ఉపా ధ్యాయులు, పోలీసులు పాల్గొన్నారు.

జాతీయ యువజన దినోత్సవం

స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని రామంతాపూర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థి నాయకులు

రామంతాపూర్, జనవరి 9 : స్వామి వివే కానంద జయంతిని పురస్కరించుకొని అఖిల భారత జాతీయ యువజన దినోత్సవాన్ని మంగళవారం రామంతాపూర్‌లో నిర్వహిం చారు. రామంతాపూర్ నగర కార్యదర్శి లోకేశ్ ఆధ్వర్యంలో పలు కళాశాలల విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో ఎల్‌బీనగర్ విభాగం కన్వీనర్ శ్యామ్ కిరణ్, ఎల్‌బీనగర్ ఏబీవీపీ రాష్ట్ర ఎస్ఎఫ్ఎస్ కోకన్వీనర్ బుర్ర అఖిల్, నగర కార్యదర్శి సిద్దు, నర్సింహ, జశ్వంత్, నవీన్, విజయ్, సంతోష్, శ్రీనివాస్ వినయ్, సంతు, ప్రవీణ్, శివసాయి తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియ

దరఖాస్తుల ఆన్‌లైన్ పనులను పరిశీలిస్తున్న పోచారం కమిషనర్ వేమన రెడ్డి

మల్కాజిగిరి, జనవరి 9: మల్కా జిగిరి సర్కిల్, అల్వాల్ సర్కిల్ పరిధిలో వచ్చిన అభయ హస్తం దరఖాస్తులను అధికారులు ఆన్‌లైన్‌లో నమోదు చేయి స్తున్నారు.మల్కాజిగిరి, అల్వాల్ సర్కిళ్ల డీసీలు రాజు, శ్రీనివాస్ రెడ్డి దరఖా స్తుల నమోదు ప్రక్రియను మంగళ వారం పరిశీలించారు. దరఖాస్తుల్లో ఆధార్, రేషన్ కార్డు, సెల్ ఫోన్ నంబ ర్లను ఆన్‌లైన్‌లో జాగ్రత్తగా నమోదు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

ఘట్‌కేసర్, పోచారంలో 60 శాతం..

ఘట్‌కేసర్, జనవరి 9 : ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారంటీల దరఖాస్తులు పోచారం ఘట్‌కేసర్ మున్సిపాలిటీల్లో ఆన్‌లైన్ చేస్తున్నట్లు కమిషనర్లు ఎండి సాబేర్ అలీ, వేమన రెడ్డి మంగళవారం తెలిపారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీలో 8వేల,346, పోచారం మున్సిపాలి టీలో 7వేల,947 దరఖాస్తులు అంది నట్లు కమిషనర్లు తెలిపారు. ఇప్పటి వరకు 60 శాతం దరఖాస్తులను ఆన్ లైన్ చేసినట్లు పేర్కొన్నారు.

కాప్రాసర్కిల్‌లో 32శాతం..

కాప్రా, జనవరి 9: కాప్రాసర్కిల్‌లో అభయ హస్తం దరఖాస్తులు భద్రంగా ఉన్నాయని, వాటి కంప్యూటరీకరణ పనులు పకడ్బందీగా జరుగుతున్నా యని సర్కిల్ డిప్యూటీ కమిషనర్ పి.ముకుందరెడ్డి తెలిపారు. మంగళ వారం సర్కిల్ కార్యాలయంలో డీసీ మాట్లాడుతూ.. కాప్రాసర్కిల్ కార్యా లయం, సాయి సుధీర్ కాలేజీ, వసుం ధర కాలేజీ,సెయింట్ పాయ్స్ కాలే జీలో కంప్యూటరీకరణ జరుగుతున్నద ని పేర్కొన్నారు. మంగళవారం మధ్యా హ్నం వరకు 32శాతం (20,237) అభయ హస్తం అప్లికేషన్లను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసినట్టు తెలిపారు. నమోదు ప్రక్రియ ఈ నెల 17లోపు పూర్తి చేస్తా మని డీసీ తెలిపారు.

ఉప్పల్ సర్కిల్ పరిధిలో...

ఉప్పల్ : ఉప్పల్ సర్కిల్ పరిధిలోని ప్రజాపాలన అభయహస్తం దరఖా స్తుల ఆన్‌లైన్ ప్రక్రియ కొనసాగు తుంది. ఉప్పల్ సర్కిల్ కార్యాల యంలో ఏర్పాటు చేసిన ఆన్‌లైన్ కేంద్రంలో దరఖాస్తులను మంగళ వారం నమోదు చేస్తున్నారు. ఈ మేర కు దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను వేగంగా పూర్తిచేస్తామని అధికారులు తెలిపారు.

జయంతి వేడుకలు

చర్లపల్లి, జనవరి 9 : తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో ప్రథమ ముస్లిం మహిళా ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్, కార్మిక నాయకుడు ఎన్‌వీ.భాస్కర్‌రావు జయంతి వేడుకలు నిర్వహించారు. ఏఎస్‌రావునగర్ డివిజన్ పరిధిలోని కమలానగర్ కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ప్రతినిధులు జయ ప్రకాశ్, రషీద్, అశోక్, శ్రీనివాస్ ఫాతిమా షేక్, కార్మిక నాయకుడు ఎన్‌వీ.భాస్కర్‌రావు చిత్ర పటాలకు పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్య ఆవ శ్యకతపై సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర నాయకుడు చంద్రశేఖర్, సామాజిక ఉద్యమ నాయకులు ప్రసాద్, సింగరాయగౌడ్, శ్రీమ న్నారాయణ, షేక్ షావలి, రవి పాల్గొని ప్రసగించారు.

ముదిరాజ్ ఆత్మీయ సమ్మేళనం

నేరేడ్‌మెట్, జనవరి 9: యాప్రాల్‌లో ముదిరాజ్ సంఘం నూతన సంవత్సరం 2024 క్యాలెండర్‌ను ఆ సంఘం ప్రతినిధులు మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, సురేందర్, శ్రీకాంత్, మధు, ఆంజనేయులు, యాప్రాల్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు చంద్రశేఖర్, శంకర్, సాయిబాబా, చంద్రయ్య, కనకరాజు, శ్రీరాంశ్రీధర్, నరేశ్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.